బీఆర్ఎస్ నాయకుడికి రవీంద్రకుమార్ పరామర్శ

బీఆర్ఎస్ నాయకుడు ఆంజనేయులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట(దేవరకొండ), మార్చి 9 : డిండి మండలం గోనబోయినపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గున్నమోని ఆంజనేయులు రోడ్డు ప్రమాదంలో గాయపడి దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆస్పత్రికి వెళ్లి ఆంజనేయులును పరామర్శించారు. అతడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట రాజీ నేని వెంకటేశ్వరరావు, రాఘవాచారి, మల్లయ్య, శ్రీను, వడ్త్యబాలు ఉన్నారు.

నాయకుడి మృతికి సంతాపం

మాల్ : మండంలోని పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఊకొండి గురువయ్యగౌడ్ మృతికి మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. ఆది వారం ఆయన రాంనగర్‌కు వెళ్లి గురువయ్య గౌడ్ మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఆయన వెంట ముద్దు జోగయ్య గౌడ్, నల్ల యాదయ్య గౌడ్, మొగుతాల శంకర్ గౌడ్, ఊకోండి బ్రదర్స్ ఉన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్

హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

- బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు దస్రూనాయక్

కొండమల్లేపల్లి, మార్చి 9 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసరా పింఛన్లు పెంచుతామని చెప్పి వృద్ధులు, దివ్యాంగులను మభ్యపెట్టారని అధికారం చేపట్టి సంవత్సరం దాటినా నేటికీ పెంచలేదని పేర్కొన్నారు. కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డ పెండ్లికి తులం బంగారం ఇస్తామన్నారని, మరి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రుణమాఫీ, రైతుబంధు డబ్బులు నేటికీ రైతులకు అందలేదన్నారు. ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి నాలుగు పథకాలపై ప్రచారం చేసి చివరకు మండలానికి ఒక గ్రామానికి మాత్రమే వర్తించేలా చేయడం, చాలా మంది అర్హులకు మొండి చేయి చూపడం తగదన్నారు. పథకాల పేరుతో దరఖాస్తులు స్వీకరిస్తూ కాలయాపన చేస్తుండడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్నదన్నారు. తాము ఓడిపోతామనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు రమావత్ తులసీరాం నాయక్, నాయకులు పెద్దిశెట్టి సత్యం, గుంబోయిన లింగంయాదవ్, దాచేపల్లి నరేందర్, రావుల వెంకటయ్య, ముడావత్ పాండు, వరికుప్పల పాండు, గోవిందునాయక్, శ్రీను, బోడగిరి పాల్గొన్నారు.

గొర్రెల పెంపకం దారులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

- సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

మాడ్గులపల్లి, మార్చి 9: గొర్రెల పెంపకం దారులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని శ్రీకృష్ణ గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా కార్యదర్శి ఊరిబండి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో యాదవుల అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేశారని, వారికి గొర్రెల యూనిట్లను అందించి ఆర్థికంగా ఆదుకున్నారన్నారు. ఒక్కో గ్రామానికి 50 శాతానికి పైగా గొర్రెల యూనిట్లను మంజూరు చేశారని పేర్కొన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం గొర్రెల యూనిట్లను పంపిణీ చేయకుండా అలసత్వం వహిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం మూగ జీవాలకు నట్టల నివారణ మందులను వేయకపోవడంతో అవి మృత్యువాత పడుతున్నాయని, దాంతో పెంపకందారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు ఊరిబండి సైదులుయాదవ్, తగుల్ల వెంకన్న, నాగరాజు, శంకర్, దుర్గయ్య, గంగరాజుయాదవ్, వెంకన్న, కొండయ్య, సైదులు, సుధీర్, శంకర్, మల్లయ్య పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

- గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు చందూనాయక్

మర్రిగూడ, మార్చి 9 : యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గిరిజన విద్యార్థి సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు మెగావత్ చందూనాయక్ ఆరోపించారు. ఆదివారం మండలంలోని అజిలాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉన్నత చదువులు చదువుకున్నప్పటికీ ఉద్యోగాలు రాక యువత నిరాశ చెందుతుందన్నారు. ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం నాయకులు విష్ణువర్ధన్, ఉప్పునూతల లింగస్వామి, శంకర్ నాయక్, వెంకటేశ్, యాదగిరి, తిరుపతిరెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి. నల్లగొండ
బ్రాంచి: త్రిపురారం

స్థిరాస్తి (వ్యవసాయ భూములు) బహిరంగ వేలము ప్రకటన

తెలంగాణ సహకార సంఘములు రూల్-5ఇ ప్రకారము

ఇందు మూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి. బ్రాంచి త్రిపురారం నుండి దీర్ఘకాలిక అప్పు పొంది అట్టి అప్పు బాపక వాయిదా మీరిన చెల్లించని కిస్తులు రాబట్టుకొనుటకు ఈ క్రింది బకాయిదారునకు సంబంధించిన నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి. బ్రాంచి త్రిపురారంనకు తాకట్టు పెట్టబడిన స్థిరాస్తి (భూమి) బహిరంగ వేలం ద్వారా విక్రయించబడును. వేలము వేయబడు భూముల వివరములు, తేది మరియు ప్రదేశము ఈ క్రింద తెలుపబడినది. వేలములో పాల్గొను వ్యక్తులకు వేలము నియమ నిబంధనలకు కట్టుబడి వేలములో పాల్గొనవచ్చును.

క్ర.సం	బకాయిదారుని పేరు మరియు తండ్రి పేరు	సర్వే నెంబర్	విస్తీర్ణం ఎ.గు	భూమి ఉన్న శివారు గ్రామం	వేలం వేయు తేది & సమయం	వేలం వేయు ప్రదేశము
1	ధూపాటి చినవెంకమ్మ భర్త:చిన వెంకటయ్య గ్రా॥కొణతాలపల్లి, మం॥ త్రిపురారం (EP No.404/2023)	13/5 14/5 15/5 25/6 26/5 27/6 28/6 29/6	0-06 0-03 0-01 2-09 0-07 1/2 0-19 0-10 0-20	గ్రా॥ కొణతాలపల్లి	తేది: 11-03-2025 మ॥12-00 గం॥లకు	గ్రామ పంచాయతి కార్యాలయము గ్రా॥కొణతాలపల్లి మం॥ త్రిపురారం
		మొత్తం	3-35 1/2			

వేలము నియమ నిబంధనలు

1. వేలము వేయబడు భూములు బ్యాంకు వారికి తాకట్టు పెట్టబడినందున జప్తు చేయబడి వేలము వేయబడుచున్నది.
2. వేలములో పాల్గొను వ్యక్తి వేలమునకు ముందుగా రూ॥25,000/- (అక్షరాల రూపాయలు ఇరువది ఐదువేలు) డిపాజిట్ (ఇ.ఎం.డి) సేల్ ఆఫీసర్ వద్ద డిపాజిట్ చేసి వేలములో పాల్గొనవచ్చును.
3. వేలము సరైన ధర వచ్చినట్లు భావించిన వేలము అత్యధిక పాటదారుని పేరున వేలము ఖరారు చేయబడును.
4. అత్యధిక పాటదారు వేలము విలువ 15% వేలము ముగిసిన వెంటనే చెల్లించవలయును. మిగతా 85% మరియు స్టాంపు డ్యూటీ ఫౌండేజి చార్జీలను కూడా వేలము తేది నుండి (15) దినములలోగా పూర్తిగా చెల్లించవలయును. లేనిచో చెల్లించిన సొమ్ము తిరిగి ఇవ్వబడదు. జప్తు చేసుకోబడును.
5. ఎట్టి పరిస్థితిలో కూడా (15) దినములకు మించి సమయం ఇవ్వబడదు.
6. వేలములో ఒక వ్యక్తికి మించి పాల్గొనదలచినచో అట్టి వ్యక్తులు ఉమ్మడిగా వేలములో పాల్గొనుచున్నట్లు అందరి తరపునొక వ్యక్తికి అధికారమిస్తూ అఫిడవిట్ ఇవ్వవలయును. అట్టి అఫిడవిట్ రూ॥50/-ల స్టాంపు పేపరుపై ఇవ్వాలి.
7. వేలములో పాల్గొను వ్యక్తులు వేలము నియమ నిబంధనలకు కట్టుబడి ఉన్నట్లు వేలమునకు ముందు నిర్ణీత ఫారంలో అంగీకారం ఇవ్వవలయును.
8. వేలములో పాల్గొను వ్యక్తులు ప్రకటించబడిన భూములను స్వయముగా సందర్శించి, తృప్తిపడి అన్ని విషయములు తెలుసుకొని వేలములో పాల్గొనునట్లుగా భావించబడును.
9. సదరు భూములకు రహదారుల విషయములో ఏ విధమైన హామీలు బ్యాంకు తరుపున ఉండవు. స్థానికంగా ఉన్న వనరులే అంతిమం.
10. కొనుగోలుదారుడు పూర్తి డబ్బు చెల్లించి భూమి మార్కిడి చేసుకొను వరకు అట్టి భూమిపై ఏ విధమైన హక్కు ఉండదు.
11. వేలము వేయబడు భూమి విషయములో ఏ విధమైన అభ్యంతరములు వచ్చినను అవి పరిష్కరించు ఉత్తర్వులు జారీ చేసిన పిదప వేలము ఖరారు చేయబడును.
12. వేలము వేయబడు భూములు ఏక మొత్తముగా గాని విడివిడిగా గాని విక్రయించుటకు సేల్ ఆఫీసర్‌కు పూర్తిఅధికారం కలదు. ఎట్టి కారణములు చూపకుండగా వేలము వాయిదా వేయుటకు గాని రద్దు చేయుటకు గాని అధికారం కలదు. (JR/OSD, N.D.C.C. Bank Ltd. Nalgonda ఉత్తర్వుల ప్రకారం).
13. ఇతర వివరములకు సేల్ ఆఫీసర్ గారిని గాని, డిప్యూటీ రిజిస్ట్రార్/ఓ.ఎస్.డి. గారిని గాని సంప్రదించవచ్చును.

సేల్ ఆఫీసర్, యన్.డి.సి.సి. బ్యాంకు లి. నల్లగొండ
బ్రాంచి: త్రిపురారం

Manager: Cell No.9912344250, Field Officer: Cell No.8096949799

ముంచుకొస్తున్న ముప్పు.. కలుగదా కనువిప్పు

- పైపు లైన్ లీకేజీతో తాగునీరు వృథా
- దామరచర్లలోని పలు కాలనీల్లో నీటి ఎద్దడి

రోడ్డు వెంట పైప్ పగలడంతో వృథాగా పోతున్న తారు నీరు

దామరచర్ల, మార్చి 9: మండల కేంద్రంలోని నార్కట్‌పల్లి-అద్దంకి ప్రధాన రహదారి వెంట ఉన్న మిషన్ భగీరథ పైపులైన్‌కు లీకేజీ ఏర్పడి తాగునీరు వృథా అవుతోంది. మిర్యాలగూడ నుంచి దామరచర్ల వరకు రోడ్డు వెంట వేసిన పైపులైన్ మండల కేంద్రంలో పగిలి తాగునీరు వృథాగా పోతున్నాయి. కొన్ని నెలలుగా ఇదే పరిస్థితి నెలకొన్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం భూగర్భ జలాలు అడుగంటడం, కాల్వలు, చెరువుల్లో నీరు లేక పోవడంతో రైతులు వేసిన వరి పంటలు ఎండిపోతున్నాయి. రాబోయే రోజుల్లో తాగునీటికి కూడా ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి నెలకొననుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎంతో విలువైన తాగునీరు వృథాగా పోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైప్‌లైన్ ద్వారా రోజులకు రెండు పూటలా సుమారు గంట సేపు నీరు వదులుతున్నారు. అంతసేపు పైప్‌లైన్ పగిలిన ప్రాంతంలో నుంచి నీరు లీకేజీ ద్వారా వృథాగా పోతున్నది. దాంతో పాటు పైపు పగిలిన ప్రాంతంలో గుంత ఏర్పడింది. దాంతో నీటి సరఫరాను ఆపేసినప్పుడు ఆ ప్రాంతంలో నిలిచిన మురుగు నీరు పైపుల్లోకి వెళ్లి అవే నీరు తమ ఇండ్లకు వస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు. దానికి తోడు పైప్‌లైన్ పగలడంతో నీటి సరఫరా సరిగా జరుగక పలు కాలనీల్లో నీటి సమస్య తలెత్తుతున్నది. భూగర్భ జలాలు అడుగంటిన ప్రస్తుత పరిస్థితిలో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పథకం నీరే తమను ఆదుకుంటుందని, అది కాస్తా వృథా అవుతున్నదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు లీకేజీని సరి చేసి తాగునీటి వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రముఖ కవి రావిరాల బుచ్చయ్య మృతి

బుచ్చయ్య (ఫైల్)

చిట్యాల, మార్చి 9 : ప్రముఖ కవి, విరసం మొదటి తరం సభ్యుడు మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన రావిరాల బుచ్చయ్య అనారోగ్యంతో శనివారం రాత్రి హైదరాబాద్‌లో మృతి చెందారు. ఆయన విముక్తి పథం, చైతన్య బావుటా కవితా సంపుటిని, ఆముద్రిత నవల, చిందు రామక్క నవలను ఆయన రచించారు. ఆర్టీసీ బస్సు అనే వీధి నాటకాన్ని రాసి ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అనేక ప్రదర్శనలు ఇచ్చారు. విముక్తి పథం, చైతన్య బావుటా కవితా సంకలనాలను ఆవిష్కరించటానికి ఏర్పాట్లు చేసినప్పటికీ బుచ్చయ్య అనారోగ్యం వల్ల కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నామని, ఈ లోపే అతను మృతి చెందటం బాధాకరమని సృజన సాహితీ సంస్థ అధ్యక్షుడు పెరుమాళ్ల ఆనంద్ తెలిపారు. బుచ్చయ్య మృతికి ఆనంద్‌తో పాటు తెలంగాణ సాహితీ జిల్లా అధ్యక్షుడు కుకుడాల గోవర్ధన్, సృజన సాహితీ ప్రధాన కార్యదర్శి సాగర్ల సత్తయ్య, తండు కృష్ణకౌండిన్య, దర్శనం అంజయ్య, మేరెడ్డి యాదగిరిరెడ్డి, నర్రా లవేందర్‌రెడ్డి, బూరుగు రమేశ్, దూదిగామ స్వామి సంతాపం తెలిపారు.

శంకర్‌నాయక్‌కు ఎమ్మెల్సీ అవకాశం

కెతావత్ తండాలో సంబురాలు

దామరచర్ల, మార్చి 9 : జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్‌కు ఎమ్మెల్సీగా ఆ పార్టీ అధిష్టానం అవకాశం కల్పించింది. దామరచర్ల మండలం కెతావత్ తండాకు చెందిన శంకర్‌నాయక్ 1972లో నిరుపేద గిరిజన కుటుంబంలో జన్మించాడు. తండ్రి వీర్యానాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా ఉంటూ మండలంలోని దిలావర్‌పూర్ సర్పంచ్‌గా ఎన్నికయ్యాడు. తండ్రితో పాటుగా శంకర్ నాయక్ కూడా కాంగ్రెస్ పార్టీలో అంకిత భావంతో పనిచేస్తూ ఎదిగాడు. 1998-2001 వరకు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా పని చేశాడు. 2001లో జడ్పీటీసీగా, 2006 నుంచి 2011 వరకు ఎంపీపీగా పనిచేశారు. అనంతరం 2011 నుంచి 2014 వరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, 2014 నుంచి 2019 వరకు దామరచర్ల జడ్పీటీసీగా ఎన్నికయ్యాడు, 2016 నుంచి 2019 వరకు పార్టీ మిర్యాలగూడ టౌన్ అధ్యక్షుడిగా పని చేసిన అనంతరం 2019లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. పార్టీలో అంకిత భావంతో పని చేయడంతో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా ఆయనను ఎంపిక చేసినట్లు తెలుస్తున్నది. శంకర్‌నాయక్‌కు ఎమ్మెల్సీగా అవకాశం రావడంతో కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మిర్యాలగూడ, మార్చి 9: పట్టణంలోని ఎఫ్‌సీఐ ఇండస్ట్రీయల్ ఫీడర్ కింద లైన్ వర్క్ నిర్వహిస్తున్నందున సోమవారం ఎంఆర్ఐ మిల్లు వద్ద ఉన్న మిల్లులన్నింటికీ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రవీందర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఆర్ఐ మిల్లు ఏరియా ప్రాంత వినియోగదారులు సహకరించాలని కోరారు.

క్యాజువల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి : సీఐటీయూ

నందికొండ, మార్చి 9 : నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని నాట్కోఫార్మసీలో పదేండ్లుగా పని చేస్తున్న క్యాజువల్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు డిమాండ్ చేశారు. నాట్కో క్యాజువల్ కార్మికుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను కుదించి కార్మికుల శ్రమను దోచుకుంటున్న యాజమాన్యాలకు కొమ్ముకాస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు బషీర్, నాయకులు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, అనిల్, నాగరాజు, రాము పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులు చెల్లించాలి : సీపీఎం

చిట్యాల, మార్చి 9 : పాడి రైతులకు రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను మదర్ డెయిరీ వెంటనే చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు. ఆదివారం చిట్యాల మండలం ఎలికట్టె, వెల్మినేడు గ్రామాల్లో ప్రజా సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్తయ్య, పెర్క శంకరయ్య, ముత్తయ్య, అంజయ్య పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

చిట్యాల, మార్చి 9 : సమాచార హక్కు ప్రజా చైతన్య సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ కామినేని ఆస్పత్రి సహకారంతో ఆదివారం చిట్యాల జడ్పీహెచ్ఎస్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బొడ్డు బాబూరావు, వైద్యులు పాల్గొన్నారు.

తప్పుడు కేసులకు భయపడేది లేదు

బీఆర్ఎస్ లీగల్‌సెల్ నియోజకవర్గ ఇన్‌చార్జి నగేశ్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నగేశ్

చండూరు, మార్చి 9: బీఆర్ఎస్ నాయకులను బెదిరించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు కేసులు పెడుతున్నారని, వాటికి కార్యకర్తలు భయపడరని బీఆర్ఎస్ లీగల్‌సెల్ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి బరిగెల నగేశ్ అన్నారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి తప్పుడు కేసులు ఎన్నో ఎదుర్కొన్నారని, వాటికి భయపడేది లేదన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారిపై పెట్టిన తప్పుడు కేసులపై లీగల్ సెల్ తగిన చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్ని మండల కేంద్రాల్లో పార్టీ లీగల్ సెల్ సమావేశాలు నిర్వహించి కార్యకర్తలకు అండగా ఉంటున్నట్లు తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఇరిగి రామన్న, రామకష్ణ, శంకరాచారి, మహేశ్ పాల్గొన్నారు.

సెల్ టవర్ల సామగ్రి దొంగలించే ముఠా అరెస్ట్

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సాగర్ సీఐ బీసన్న

నందికొండ, మార్చి 9 : సెల్ టవర్లలో సిగ్నల్ కోసం ఏర్పాటు చేసే యూనిట్లను దొంగలించే ముఠాను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు నాగార్జునసాగర్ సీఐ బీసన్న తెలిపారు. ఆదివారం స్థానిక విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. తిరుమలగిరి(సాగర్), హాలియా, పెద్దవూర, నర్సరావుపేట మండలాల పరిధిలోని పలు ఎయిర్‌టెల్, బీఎస్ఎన్ఎల్ టవర్ల నుంచి రేడియో రిమోట్ యూనిట్లు, బేస్ బాండ్ యూనిట్లు చోరీకి గురయ్యాయి. కంపెనీ వారి ఫిర్యాదు మేరకు ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు ఆయా మండలాల్లో ప్రత్యేక పోలీసు బృందాలతో నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో పెద్దవూర మండలం పోతునూరు టోల్ గేట్ వద్ద సీఐ బీసన్న, పెద్దవూర ఎస్ఐ వీరబాబు వాహనాలు తనిఖీ చేస్తుండగా తిరుమలగిరి (సాగర్) మండలం జానారెడ్డి కాలనీకి చెందిన జటావత్ మహేశ్ (మహేష్‌బాబు), జటావత్ నగేశ్, జటావత్ వినోద్ అనుమానాస్పదంగా కనిపించడంతో తనిఖీ నిర్వహించారు. వారి వద్ద సెల్ టవర్ల యూనిట్లు ఉండడంతో అదుపులోకి తీసుకొని విచారించారు. వారు సెల్ టవర్ల యూనిట్లను చోరీ చేసి హైదరాబాద్ నాంపల్లికి చెందిన మాలిక్‌కు విక్రయిస్తున్నట్లు వెల్లడించారు. వారి వద్ద నుంచి ఒక ఫోర్డు కారు, రిమోట్ యూనిట్లు, రూ.50 వేల నగదును స్వాధీనం చేసుకున్నామని, కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. వీరి వద్ద నుంచి టవర్ సామగ్రి కొనుగోలు చేసే వ్యక్తి పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు, సాగర్ సీఐ బీసన్న, పెద్దవూర ఎస్ఐ వీరాబాబు, హెడ్ కానిస్టేబుల్ ఈదయ్య, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మర్రిగూడ :సమ్మేళనంలో పాల్గొన్న ఖుదాభక్షపల్లి స్కూల్ పూర్వ విద్యార్థులు

త్రిపురారం : నీలాయిగూడెం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు

మర్రిగూడ, మార్చి 9 : మండలంలోని ఖుదాభక్షపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2004-05 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు చదువు చెప్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, నర్సింహ, సులేమాన్, సాయిరాం, సైదులు, పూర్వ విద్యార్థులు బూడిద సురేశ్, మైలారపు గిరేశ్, పందుల మహేందర్, ఆంబోతు భాస్కర్, తోకల శ్రీకాంత్, లింగమయ్య, నీల శ్రీధర్, సుధాకర్, హనుమంతు, లింగస్వామి, రాధిక, యాదమ్మ, సుచరిత, శ్రీలత, శిరీష పాల్గొన్నారు.

నీలాయిగూడెంలో..

త్రిపురారం : మండలంలోని నీలాయగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991-1992 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. తమకు చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు రవి, నాగయ్య, జానిమియా, సాగర్‌రావు, సూర్యనారాయణరెడ్డి, వెంకటయ్య, గంగాధర్‌రావు, సుబ్రహమణ్యశర్మ, ముత్యాలు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- భువనగిరి ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి

వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి

శాలిగౌరారం, మార్చి 9 : గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ శాలిగౌరారం, సూర్యాపేట లయన్స్ కంటి ఆస్పత్రి సహకారంతో ఆదివారం శాలిగౌరారం పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ శ్రీనివాస్, సూర్యాపేట లయన్స్ ఆస్పత్రి చైర్మన్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, దాత చాడ రమేశ్‌చందర్ రెడ్డి, ఝాన్సీ, మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షుడు డెంకెల సత్యనారాయణ, వెంకటాచారి, భిక్షం, రాపాక రాజు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలందరికీ ఉచితంగా కంటి వైద్యం

- ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మర్రిగూడ(నాంపల్లి), మార్చి 9 : నియోజకవర్గ ప్రజలందరికీ ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేయిస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే మునుగోడు, చండూరు మున్సిపాలిటీ కేంద్రాల్లో వైద్య శిబిరాలు నిర్వహించినట్లు చెప్పారు. కంటి వైద్య శిబిరాలను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

జాతీయ సదస్సును విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, మార్చి 9 : ఈ నెల 17, 18 తేదీల్లో స్థానిక కేఎన్ఎం ప్